www.aksharadarbar.com

గురువారం 09, మే 2024

అక్షర దర్బార్

voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :82 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

ప్రేమేందర్ రెడ్డి నామినేషన్ దాఖలు

ఖమ్మంనల్గొండవరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గురువారం నామినేషన్ వేశారు. ప్రేమేందర్ రెడ్డి తరపున వరంగల్ జిల్లా బీజీపీ అధ్యక్షుడు గంటా రవికుమార్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. గురువారంతో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగిసింది. శుక్రవారం పరిశీలన జరగనుంది.

– అక్షర దర్బార్, నల్గొండ

అమెరికాలో హనుమకొండ విద్యార్థి మిస్సింగ్

ఈ నెల 2 నుంచి అదృశ్యం

03



- ఒకరిది మరిపెడ బంగ్లా
- మరొకరిది బలపాల
- రఘురాం రెడ్డి తొలిసారి...
- నాలుగోసారి నామా
- ముఖాముఖి తలపడుతున్న నేతలు
- ప్రత్యర్థులిద్దరూ ఉద్దండులు, సంపన్నులు

02

ఉమ్మడి వరంగల్ జిల్లా వాసుల చూపంతా ఇప్పుడు ఖమ్మం వైపు మళ్లింది. ఖమ్మం లోకసభ స్థానానికి డోర్నకల్ నియోజకవర్గానికి చెందిన వారు పోటీలో నిలవడమే ఇందుకు కారణం. ప్రధానంగా పోటీ ఉన్న ఇద్దరి నేతలు ఇక్కడి వారు కావడం గమనార్హం. ఎవరికి వారు పోటీ పోటీగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఒకరికి తగ్గకుండా మరోకరు ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి మొదటి సారి ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. తన తండ్రి రామసహాయం సురేందర్ రెడ్డి సుదీర్ఘ రాజకీయ అనుభవం గల బలమైన నాయకుడు కావడం ఆయనకు మరింత బలాన్ని చూకూర్చింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండటం, సమీప బంధువు పొంగులేటి మంత్రిగా ఉండటం రామసహాయానికి కలిసచ్చే అవకాశం. ఈయన వియ్యంకుడు సినీ హీరో వెంకటేష్ తన గ్లామర్ తో ప్రజలను ఆకట్టుకుంటున్నారు. బీఆర్ఎస్ నుంచి పోటీ చేస్తున్న నామా నాగేశ్వర్ రావు గతంలో ప్రజాప్రతినిధిగా పనిచేసిన అనుభవం ఉండటం ఆయనకు సానుకూల అంశం. సిట్టింగ్ ఎంపీగా అక్కడి ప్రజలతో నేరుగా సంబంధాలు కలిగి ఉండటం నామాకు మరింత కలిసి రానుంది. సుదీర్ఘ కాలం టీడీపీలో పనిచేసిన ఆయన బీఆర్ఎస్ లో చేరారు. రెండు పార్టీల వారితో ఆయనకు మంది సంబంధాలు ఉండటం ఆయనకు ప్లస్ పాయింట్. నాలుగోసారి ఆయన పోటీలో నిలిచారు. బీజేపీ నుంచి తాండ్ర వినోద్ రావు పోటీలో ఉన్నారు. ప్రధాన పార్టీలైన బీజీపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ నుంచి అభ్యర్థులు అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. అయితే బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థలు మద్యే పోరు కనిపిస్తోంది. ప్రత్యర్థులిద్దరు ఉద్దండులే. ఇరువురు సంపన్నులే కావడం విశేషం. డోర్నకల్ నియోజకర్గానికి చెందిన వారు ఖమ్మం పోరులో ఉండటంపై 'అక్షర దర్బార్' ప్రత్యేక కథనం...

– అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

ప్రధాన అభ్యర్థుల్లో ఇద్దరిది డోర్నకల్

ఖమ్మం పోరులో ఓరుగల్లు

- తక్కువ కాలంలో మోడీ వద్ద అరూరికి గుర్తింపు
- మూడోసారి ప్రధాని మోడీనే
- అవినీతిలో కూరుకుపోయిన కాంగ్రెస్
- తొర్రూరు జనసభలో రాజస్థాన్ సీఎం భజన్ లాల్ శర్మ
- అరూరి రమేశ్‌ను గెలిపించాలని ప్రజలకు పిలుపు

04

కమలం వికసించబోతుంది

ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో వరంగల్ నియోజకవర్గం నుంచి కమలం వికసించబోతుందని రాజస్థాన్ రాష్ట్ర ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ అన్నారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో గురువారం జరిగిన బీజేపీ జనసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భజన్ లాల్ శర్మ మాట్లాడుతూ వరంగల్ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ ను ఆశీర్వదించి మోడీకి కానుకగా పంపించాలని కోరారు. దేశ ప్రజలందరూ నరేంద్ర మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. మూడో సారి కూడా ప్రధాని మోడినే అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాని పీవీ నరసింహారావుని కూడా అవమానించిందని పేర్కొన్నారు. అరూరి రమేష్ గత పదేళ్లుగా ప్రజా సేవ చేస్తున్నారని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అహంకారంతో పనిచేస్తుంది. ప్రజలు తప్పక ఆ పార్టీకి బుద్ధి చెప్తారని అన్నారు.

– అక్షర దర్బార్, తొర్రూరు

బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి

స్వాగతించిన అరూరి రమేష్

పరకాలకు చెందిన బీఆర్ఎస్ నేతలు పలువురు కారు దిగి గురువారం బీజేపీలో చేరారు వీరిలో చందుపట్ల రమణారెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ కాషాయ కండువా కప్పి బీజేపీలోకి స్వాగతించారు. స్థానిక బీజేపీ నేతలు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. – అక్షర దర్బార్, పరకాల

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

ఖమ్మం పోరులో
ఓరుగల్లు

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి :

ఉమ్మడి వరంగల్ జిల్లా వాసుల చూపంతా ఇప్పుడు ఖమ్మం వైపు మళ్లింది. ఖమ్మం లోకసభ స్థానానికి డోర్నకల్ నియోజకవర్గానికి చెందిన వారు పోటీలో నిలవడమే ఇందుకు కారణం. ప్రధానంగా పోటీ ఉన్న ఇద్దరి నేతలు ఇక్కడి వారు కావడం గమనార్హం. ఎవరికి వారు పోటీ పోటీగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఒకరికి తగ్గకుండా మరోకరు ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్ధి రామసహాయం రఘురాం రెడ్డి మొదటి సారి ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. తన తండ్రి రామసహాయం సురేందర్ రెడ్డి సుదీర్ఘ రాజకీయ అనుభవం గల బలమైన నాయకుడు కావడం ఆయనకు మరింత బలాన్ని చూకూర్చింది. రాష్టంలో కాంగ్రెస్ అధికారంలో ఉండటం, సమీప బంధువు పొంగులేటి మంత్రిగా ఉండటం రామసహాయానికి కలిసచ్చే అవకాశం. ఈయన వియ్యంకుడు సినీ హీరో వెంకటేష్ తన గ్లామర్ తో ప్రజలను ఆకట్టుకుంటున్నారు. బీఆర్ఎస్ నుంచి పోటీ చేస్తున్న నామా నాగేశ్వర్ రావు గతంలో ప్రజాప్రతినిధిగా పనిచేసిన అనుభవం ఉండటం ఆయనకు సానుకూల అంశం. సిట్టింగ్ ఎంపీగా అక్కడి ప్రజలతో నేరుగా సంబంధాలు కలిగి ఉండటం నామాకు మరింత కలిసి రానుంది. సుదీర్ఘ కాలం టీడీపీలో పనిచేసిన ఆయన బీఆర్ఎస్ లో చేరారు. రెండు పార్టీల వారితో ఆయనకు మంది సంబంధాలు ఉండటం ఆయనకు ప్లస్ పాయింట్. నాలుగోసారి ఆయన పోటీలో నిలిచారు. బీజేపీ నుంచి తాండ్ర వినోద్ రావు పోటీలో ఉన్నారు. ప్రధాన పార్టీలైన బీజీపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ నుంచి అభ్యర్ధలు అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. అయితే బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్ధలు మధ్యే పోరు కనిపిస్తోంది. ప్రత్యర్ధులిద్దరు ఉద్దండులే. ఇరువురు సంపన్నులే కావడం విశేషం. డోర్నకల్ నియోజకర్గానికి

చెందిన వారు ఖమ్మం పోరులో ఉండటంపై

'అక్షర దర్బార్' ప్రత్యేక కథనం...

రామసహాయం రఘురాంరెడ్డిది మరిపెడ బంగ్లా. ఇక్కటి ప్రజలతో రామసహాయం కుటుంబానికి సత్సంబంధాలు ఉన్నాయి. రఘురాం తండ్రి సురేందర్ రెడ్డి సుదీర్ఘ రాజకీయ అనుభవం గల నాయకుడు. రాష్ట్ర వ్యాప్తంగా సురేందర్ రెడ్డికి ఎంతో మంది రాజకీయ శిష్యులు ఉన్నారు. సురేందర్ రెడ్డి డోర్నకల్ ఆసెంబ్లీ నియోజకవర్గం నుంచి 4సార్లు, వరంగల్ పార్లమెంటు స్థానం నుంచి 4సార్లు గెలిచిన రికార్డు ఉంది. రామసహాయంకు సమీప బంధువు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ఖమ్మం శాసన సభ్యునిగా ఎన్నికై రేవంత్ రెడ్డి సర్కారులో మంత్రి పదవిని పొందారు. అటు సురేందర్ రెడ్డి నెట్ వర్క్, ఇటు మంత్రి పొంగులేటి నెట్ వర్క్ తో రఘురాం దూసుకెళ్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండటం ఆయనకు సానుకూల అంశం. రఘురాం వియ్యంకుడు సినీ హీరో వెంకటేష్ తన గ్లామర్ తో ఖమ్మం ప్రజలను ఆకర్షిస్తున్నారు. కాగా నామా నాగేశ్వర్ రావుది బలపాల గ్రామం. ఇది కూడా డోర్నకల్ నియోజకవర్గం పరిధిలోనే ఉంటుంది. టీడీపీలో సుదీర్ఘ కాలం పనిచేసిన నామా బీఆర్ఎస్ లో చేరారు. టీడీపీలోనూ, బీఆర్ఎస్ లోనూ పలు బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం పార్లమెంటు సభ్యునిగా గెలిచిన అనుభవం ఉంది. సిట్టింగ్ ఎంపీగా ఉన్న నామాకు ఖ మ్మం పార్లమెంటు నియోజకవర్గ ప్రజలతో నేరుగా సత్సంబంధాలు ఉన్నాయి. టీడీపీలో సుదీర్ఘ కాలం పనిచేశారు. అనంతరం బీఆర్ఎస్ లో చేరారు. రెండు పార్టీల వారితో ఆయనకు సంబంధాలు ఉన్నాయి. ఆయన కంటూ ప్రత్యేక నెట్ వర్క్ ఉంది. గులాబీ పార్టీ బలం సైతం ఉంది. గత నవంబర్ లో జరిగిన ఆసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి చవిచూడం ఆయనకు ప్రతికూలాంశం. అయినప్పటికి రఘురాం రెడ్డి, నామా నాగేశ్వర్ రావు మధ్య గట్టి పోటీ ఉంది.

- ప్రధాన అభ్యర్థుల్లో ఇద్దరిది డోర్నకల్ నియోజకవర్గమే..
- ఆర్ఆర్ఆర్ ది మరిపెడ బంగ్లా
- నామా నాగేశ్వర్ రావుది బలపాల
- రఘురాం రెడ్డి తొలిసారి ఎన్నికల బరిలో..
- నాలుగోసారి నామా..
- ముఖాముఖి తలపడుతున్న ఇద్దరు
- ప్రత్యర్ధులిద్దరూ ఉద్దండులే
- ఇద్దరూ సంపన్నులే..

నామాది సుధీర్ఘ రాజకీయ అనుభవం

నామా నాగేశ్వర్ రావు ఖమ్మం లోకసభ స్థానానికి 2004లో తెలుగు దేశం పార్టీ నుంచి పోటీ చేసి ఓటమి చెందారు. 2009 ఎన్నికల్లో నిలబడి మొదటిసారి లోకసభ సభ్యుడిగా విజయం సాధించారు. 2014 పార్లమెంటు ఎన్నికల్లో పరాజయం పొందారు. 2018లో శాసనసభకు పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం బీఆర్ఎస్ లో చేరారు. 2019లో బీఆర్ఎస్ నుంచి ఖమ్మం ఎంపీగా పోటీ చేసి గెలుపొందారు. టీడీపీలో చాలా కాలం పనిచేసిన ఆయన అనంతరం బీఆర్ఎస్ లో చేరారు. 2019లో గులాబీ పార్టీ నుంచే ఖమ్మం లోకసభ స్థానానికి పోటీ చేసి ఘన విజయం సాధించారు. జూన్ 2009లో ఆస్ట్రేలియాలో భారతీయ విద్యార్థులపై దాడి జరిగినప్పుడు నాగేశ్వరరావు అప్పటి ఎమ్మెల్యే రేవంత్ రెడ్డితో కలిసి ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌కు వెళ్లి విద్యార్థులతో సమావేశమయ్యారు . మెల్ బోర్న్ లో రైలులో ప్రయాణించి గాయపడ్డ వారిని పరామర్శించారు. రాజకీయాల్లోకి రాకముందే వ్యాపారం కొనసాగించారు. సంపన్నులుగా గుర్తింపు తెచ్చుకున్నారు. రెండు సార్లు ఎంపీగా పనిచేసిన కాలంలో నియోజకవర్గానికి ఆయన చేసిన సేవా కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నారు. ఖమ్మం అభివృద్ధికి ఆయన పాటుపడ్డ తీరును, ఎలా వృద్ధి చెందిందో ఓటర్లకు గుర్తుచేస్తూ తన గెలుపు కోసం కృషి చేస్తున్నారు. ఎంతో అనుభవం గల నామా నాగేశ్వర్ రావు గెలుపోటములు అనుభవించారు. ఈ ఎన్నికల్లో మరోసారి గెలవాలనే పట్టుదలతో ముందుకెళ్తున్నారు.

చేజారిన అవకాశాలు

రామసహాయం సురేందర్ రెడ్డి జయమాల దంపతుల కుమారుడు రఘురాం రెడ్డి హైదరాబాద్ లోని నిజాం కళాశాలలో బీకామ్ చదివారు. అనంతరం పీజీ డిప్లొమా విద్యను అభ్యసించారు. ప్రస్తుతం వ్యాపార రీత్యా హైదరాబాద్ లో నివాసం ఉంటున్నారు. రఘురాం రెడ్డికి ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు వినాయక్ రెడ్డి సినీ హీరో దగ్గుబాటి వెంకటేష్ పెద్ద కుమార్తె ఆశ్రితను వివాహం చేసుకున్నారు. చిన్న కుమారుడు అర్జున్ రెడ్డి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కుమార్తెను వివాహం చేసుకున్నారు. రఘురాం రెడ్డి ఒక వైపు వ్యాపారాలు చేస్తూనే.. 1985 నుంచి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. దివంగత ప్రధానమంత్రులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావులతో వీరి కుటుంబానికి సాన్నిహిత్యం ఉండేది. గతంలో డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గం, వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్ ఛార్జిగా పనిచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి 2012లో రాజ్యసభకు, 2014లో ఎమ్మెల్సీ పదవులకు రఘురాం రెడ్డిని నామినేట్ చేయగా చివరి నిమిషంలో రాజకీయ సమీకరణలో భాగంగా ఆ పదవులు వేరే వారిని వరించాయి. 2014లో పాలకుర్తి, 2018లో పాలేరు నియోజకవర్గం నుంచి టిక్కెట్ ఆశించినప్పటికీ దక్కలేదు. ఎప్పటి నుంచో పోటీ చేయాలని చూస్తున్నప్పటికి రాజకీయ సమీకరణాల్లో భాగంగా అవకాశం రాలేదు. మరిపెడ బంగ్లా లో ప్రస్తుత ప్రభుత్వ కార్యాలయాలుగా కొనసాగుతున్న మార్కెట్ యార్డు, పోలీస్ స్టేషన్, తహసీల్దార్, ఎంపీడీవో, ఆర్టీసీ బస్టాండ్, పీహెచ్ సీ లు , ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ కళాశాలలు, టిటిడి కళ్యాణ మండపాలకు దశాబ్దాల కిందటే ఉచితంగా స్థలాలను విరాళం ఇచ్చారు. వరంగల్ లో రెడ్డి ఉమెన్స్ హాస్టల్ ను నిర్మించారు. అనేక ప్రాంతాల్లో రామాలయాలను, శివాలయాలను, వేంకటేశ్వరస్వామి ఆలయాలను నిర్మించారు. 2011–2013లో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్ సీ ఏ) ప్యాటరన్ గా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ వైస్ ఛైర్మన్ గా , హైదరాబాద్ రేస్ క్లబ్ బోర్డు సభ్యులుగా వ్యవహరిస్తున్నారు. ఈ ఎన్నికల్లో గెలిచి తన సత్తా చాటాలనే ఆకాంక్షతో ఉన్నారు.

పదేళ్ల అభివృద్ధిని ఐదు నెలల్లో
నిర్వీర్యం చేసిన కాంగ్రెస్

- దేవుడిపై ఒట్టు వేసి మరోసారి మోసానికి సిద్ధమైన రేవంత్ రెడ్డి
- వరంగల్ ప్రజలు కాంగ్రెస్ ను నమ్మొద్దు
- సుధీర్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- బీఆర్ఎస్ నేతలు బండా ప్రకాష్, చల్లా ధర్మారెడ్డి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

అక్షర దర్బార్, పరకాల : పదేళ్లలో రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు నెలల్లో నిర్వీర్యం చేసిందని మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆరోపించారు. గురువారం పరకాల పట్టణంలో వారు విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. పదేళ్ల అభివృద్ధి, సంక్షేమాన్ని 5 నెలల్లో సమాధి చేసింది కాంగ్రెస్ పార్టీ అని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో బోగస్ హామీలతో అధికారంలోకి వచ్చి మళ్లీ దేవుళ్ల మీద ప్రమాణాలు చేస్తూ కొత్త మోసానికి సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమయ్యారని మండిపడ్డారు. ప్రజలు కాంగ్రెస్, బీజేపీలను నమ్మి మరోసారి మోసపోయి గోస పడొద్దని హితవుపలికారు. ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, గ్రామాల్లోకి వెళ్లినప్పుడు బీఆర్ఎస్ కే ఓటేస్తాం అంటున్నారని అన్నారు. సుధీర్ కుమార్ భారీ మెజారిటీతో గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.
మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ప్రధాని స్థాయిలో మోడీ తెలంగాణకు వస్తే వరాలు ప్రకటిస్తారని ఆశించాం కానీ ఈ ప్రాంతానికి సంబంధం లేని విషయాలు చెప్పి వెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పల్లెల్లో రైతులు సుభిక్షంగా ఉన్నారంటే కేసీఆర్ చలువేనని, తాగు నీటికి ఇబ్బందులు లేకుండా చేసిన అపర భగీరథుడు కేసీఆర్ అని కొనియాడారు. మామునూరు విమానాశ్రయం ఏర్పాటుపై కేంద్రం వివక్ష చూపిస్తోందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ప్రధాని మోడీ అవమానించారని అన్నారు. ఎంపీ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడు సార్లు, ప్రధాని వరంగల్ కు వచ్చినప్పుడే నా విజయం ఖారారైందన్నారు. తెలంగాణపై కేంద్ర ప్రభుత్వానికి ఎందుకింత వివక్ష అని ఆవేదన వ్యక్తం చేశారు. కడియం శ్రీహరి బిడ్డ రూపంలో కాంగ్రెస్, కడియం శిష్యుడి రూపంలో బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ వస్తున్నారని, ఇద్దరికీ బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బ్రిటిష్ పాలన కంటే రేవంత్ రెడ్డి పాలన ప్రమాదకరంగా ఉందని, మన తెలంగాణను కాపాడుకోవాలంటే మీ బిడ్డగా నన్ను గెలిపించండి. ఈ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉంటానని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న నాగూర్ల వెంకటేశ్వర్లు

మృతుడి కుటుంబ సభ్యులకు
నాగూర్ల పరామర్శ..

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలోని విలీన గ్రామం సీతారాంపురంలో ఇటీవల మృతి చెందిన లాండే రాజేశ్వరరావు కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర మాజీ రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఆయనవెంట పురుషోత్తం, జుపాక భాస్కర్, నాగూర్ల యువసేన నాయకులు రాకేష్, ఆరె సంక్షేమ సంఘ నాయకులు కైరిక సుధాకర్, మటికి మల్లయ్య, లాండే మల్లయ్య, లాండే కృష్ణ , నరసయ్య తదితరులు ఉన్నారు.

క్రీడా దుస్తులు సీజ్

అక్షర దర్బార్, వరంగల్ ప్రతిని : ఆటోనగర్ క్రాస్ రోడ్డులోని చెక్ పోస్టు వద్ద నిర్వహించిన తనిఖీలో క్రీడా దుస్తులను మట్టెవాడ పోలీసులు పట్టుకున్నారు. ఓ వ్యాన్ లో రూ.1.41లక్షల విలువ చేసే 34 బాక్సుల లోయర్లు, 28 బాక్సుల షర్టులు తరలిస్తుండగా పట్టుకుని సీజ్ చేసినట్లు మట్టెవాడ సీఐ తుమ్మ గోపి తెలిపారు.

రాజ్యాంగాన్ని
కాపాడుకుందాం

నర్సంపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్

ప్రచారం చేస్తున్న వేముల సాంబయ్య గౌడ్

అక్షర దర్బార్ నర్సంపేట : కాంగ్రెస్ ను గెలిపించి రాజ్యాంగాన్ని కాపాడుకుందామని నర్సంపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ కోరారు. మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ కు మద్దతుగా నర్సంపేట పట్టణంలోని 22వ డివిజన్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చే ప్రమాదం ఉందని, రిజర్వేషన్లు ఎత్తివేస్తారని ఆరోపించారు. ఇందిరమ్మ వారసుడు రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని కోరారు. కార్యక్రమంలో నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు వేముల సారంగం గౌడ్, కార్యదర్శి నాంపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు దండెం రతన్ కుమార్, ఎన్ఎస్ఈఐ పట్టణ అధ్యక్షులు కటారి ఉత్తమ్ కుమార్, బీసీ సెల్ పట్టణ ఉపాధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, యువజన నాయకులు దేశి సాయి పటేల్, డివిజన్ అధ్యక్షులు కోయా శ్రీనివాస్, కార్యదర్శి తొగరు దేవేందర్, యూత్ అధ్యక్షులు జిజుల కార్తీక్, యూత్ నాయకులు దేశీ సందీప్, రాస మల్ల బాలు పాల్గొన్నారు.

సిరంగికి బీజేపీ నాయకులు
పరామర్శ..

నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

అక్షర దర్బార్, పరకాల : ప్రముఖ వైద్యుడు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ తల్లి యాదలక్ష్మి దశదినకర్మ గురువారం ఆయన గృహంలో నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ మేయర్ డాక్టర్ రాజేశ్వరరావు, బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి పాల్గొని యాదలక్ష్మి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి సంతోష్ కుమార్ ను పరామర్శించారు.

జీరో షోడో ప్రయోగం చేస్తున్న యాక్ సభ్యులు

పరకాలలో
శూన్య నీడ ప్రయోగం

అక్షర దర్బార్, పరకాల : మనం ఎండలో ఎక్కడికి వెళ్లినా , నిల్చున్నా, కూర్చున్నా మన నీడ మనకు కనబడుతోంది అయితే సూర్యుడు భూమి చుట్టూ తిరుగుతున్న క్రమంలో ఏడాదికి రెండుసార్లు సూర్యుని కిరణాలు మనిషికి నడి నెత్తి మీద పడుతూ రెండు మూడు నిముషాలు నీడ మాయమవుతుంది. దీనిని శూన్య నీడ దినం అంటారు. అయితే ఈ ఏడాది మే 9న గురువారం మధ్యాహ్నం 12 గంటలకు శూన్య నీడ దినంగా పరకాలలో గ్రంథాలయం వద్ద యూత్ ఫర్ యాంటీ కరప్షన్ టీమ్ ప్రయోగాత్మకంగా చూపించారు. కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ వరంగల్ రీజనల్ అధ్యక్షుడు సూర రాజేందర్, యాక్ సభ్యులు నూతన్ కుమార్, యాట రాజేందర్ , కుమార్, విశ్వనాథం, గ్రంథ పాలకుడు రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న మున్నూరు కాపు సంఘం నాయకులు

శ్రీ భద్రకాళి శ్రీ భద్రేశ్వరుల కళ్యాణ
బ్రహ్మోత్సవాలు ప్రారంభం

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: వరంగల్ లోని ప్రముఖ చారిత్రాత్మక భద్రకాళి దేవస్థానంలో భద్రకాళి శ్రీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. వేద పండితులు మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటి రోజు వరంగల్ ఉమ్మడి జిల్లా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో గణపతి సేవ, సాయంకాలం సుబ్రమణ్య సేవ నిర్వహించారు.

అమెరికాలో హనుమకొండ
విద్యార్థి అదృశ్యం

అక్షర దర్బార్, హనుమకొండ: అమెరికాలో హనుమకొండకు చెందిన విద్యార్థి రూపేష్ అదృశ్యమైన ఘటన చోటు చేసుకుంది. రూపేష్ చంద్ర చికాగోలో ప్రస్తుతం విస్కాన్సిన్లోని కాంకార్డియా యూనివర్సిటీలో మాస్టర్స్ చదువుతున్నాడు. మే 2న మధ్యాహ్నం కొడుకుతో వాట్సప్ కాల్ మాట్లాడిన అనంతరం అతడి ఫోన్ స్విచ్ఛాప్‌లోకి వెళ్లిపోయిందని తండ్రి తెలిపారు. దీంతో వారు చికాగో పోలీసులకు సమాచారం అందించారు.

రూపేష్ చంద్ర(ఫైల్)

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

ఓరుగల్లులో కమలం వికసించబోతుంది

- తక్కువ సమయంలోనే మోడీ వద్ద అరూరికి గుర్తింపు
- మూడోసారి ప్రధాని మోడీనే
- అవినీతిలో కూరుకుపోయిన కాంగ్రెస్
- తొర్రూరు జనసభలో రాజస్థాన్ సీఎం భజన్ లాల్ శర్మ
- అరూరి రమేష్ ను గెలిపించాలని ప్రజలకు పిలుపు

బహిరంగ సభలో మాట్లాడుతున్న రాజస్థాన్ సీఎం భజన్ లాల్ శర్మ, హాజరైన ప్రజలు

అక్షర దర్బార్, తొర్రూరు: ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో వరంగల్ నియోజకవర్గం నుంచి కమలం వికసించబోతుందని రాజస్థాన్ రాష్ట్ర ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ అన్నారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో గురువారం జరిగిన బీజేపీ జనసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భజన్ లాల్ శర్మ మాట్లాడుతూ వరంగల్ బీజే పీ అభ్యర్థి అరూరి రమేష్ ను ఆశీర్వదించి మోడీకి కానుకగా పంపించాలని కోరారు. దేశ ప్రజలందరూ నరేంద్ర మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. మూడో సారి కూడా ప్రధాని మోడీనే అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాని పీవీని కూడా అవమానించిందని పేర్కొన్నారు. అరూరి రమేష్ పదేళ్లుగా ప్రజా సేవ చేస్తున్నారని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అహంకారంతో పనిచేస్తుంది. ప్రజలు తప్పక ఆ పార్టీకి బుద్ధి చెప్తారని అన్నారు.

- అక్రమార్కులకు అండగా హస్తం

కాంగ్రెస్ అవినీతిలో కూరుకు పోయిన పార్టీ, అక్రమార్కులకు అండగా ఉండే పార్టీ అని భజన్ లాల్ శర్మ ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. ఈసారి తెలంగాణలో బీజేపీ అత్యధిక స్థానాలు గెలుచుకుంటుందని, వాటిలో వరంగల్ ఒకటని అన్నారు. తక్కువ సమయంలో మోడీ వద్ద గుర్తింపు పొందిన వ్యక్తి అరూరి రమేష్. మీ ప్రాంత అభివృద్ధి కోసం మోడీతో మాట్లాడి నిధులు తెచ్చే వ్యక్తి రమేష్ అన్నారు.

- మోసం చేసిన కాంగ్రెస్

ఐదు నెలల కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసుగు చెందారని బీజేపీ అభ్యర్థి రమేష్ ఆరోపించారు. మార్పు అని మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి గద్దె ఎక్కిన పార్టీ కాంగ్రెస్. కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చి ఒక్క హామీ కూడా నిలబెట్టుకోలేదు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే రూ6000 పెన్షన్ ఇస్తామని చెప్పి ఇవ్వలేదు. మహిళలకు ప్రతినెల రూ.2500 ఇస్తామని చెప్పి కూడా మోసం చేశాడని అన్నారు. రైతుకు పెట్టుబడి సాయం ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని చెప్పి రైతన్నలకు కన్నీరు మిగిల్చిందని రేవంత్ రెడ్డిపై అరూరి విరుచుకుపడ్డారు. తెలంగాణ అభివృద్ధికి అండగా ఉన్న మోడీ నాయకత్వాన్ని బలపర్చండి. నేను గెలిచాక తొర్రూరు డివిజన్ ను మరింత అభివృద్ధి చేస్తాను. పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్ గా మరుస్తా. తొర్రూరులో కేంద్రం నిధులతో రోడ్ల మరమ్మతులకు చర్యలు తీసుకుంటాను. కొడకండ్లలో టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ పార్లమెంట్ ప్రబారి మురళిధర్ గౌడ్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మరావు, పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జీ లేగ రామ్మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీమన్ పాల్గొన్నారు.

రోడ్ షోలో మాట్లాడుతున్న అరూరి రమేష్

నేను పక్కా లోకల్

- ఉప్పుగల్ బిడ్డని
- ఆశీర్వదించండి... అభివృద్ధి చేసి చూపిస్తా
- కడియం శ్రీహరి మోసకారి
- బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్

అక్షర దర్బార్, ధర్మసాగర్: నేను పక్కా లోకల్ అని, ఈ ఎన్నికల్లో ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రం, పెద్దపెండ్యాల గ్రామంలో బీజేపీ నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో పాల్గొన్న ఆయన నేను మీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బిడ్డను అని, మీ ఆశీర్వాదం కోసం వచ్చాను అండగా ఉండండని కోరారు. ఈ ప్రాంతం అభివృద్ధి చేసే బాధ్యత నాది అన్నారు. ధర్మసాగర్ చెరువు నక్కల తూము కాలువ ద్వారా రైతులకు సాగు నీరు అందిస్తానని చెప్పి, ఓట్లు వేసుకొని గెలిచిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి పది సంవత్సరాలు మంత్రిగా ఉండి సాగు నీరు అందించలేకపోయాడని ఆరోపించారు. కడియం శ్రీహరి నక్కల తూము కాలువను రాజకీయ నినాదంగా వాడుకొని రైతులను మోసం చేసిండు. నేను గెలిచిన తరువాత ధర్మ సాగర్ చెరువు కింద ఉన్న 2000 ఎకరాలకు సాగు నీరు అందేలా కృషి చేస్తానని రమేష్ అన్నారు. ధర్మ సాగర్ నుంచి దేవనురు మీదుగా ఎల్కతుర్తి వరకు రోడ్డు విస్తరణ, ధర్మసాగర్ లో డిగ్రీ కళాశాల కోసం, ముప్పారం నుంచి వేలేరు మండల కేంద్రం వరకు రోడ్డు వెడల్పునకు, రైల్వే వ్యాగన్ యూనిట్ లో ధర్మసాగర్ ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు, పెద్దపెండ్యాల నుంచి కరుణపురం వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు.

మోసం చేసిన వ్యక్తి కడియం

కడియం శ్రీహరి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో తట్టేడు మట్టి కూడా పొయలే. ఆయన రాజకీయ భవిష్యత్తు కోసం స్టేషన్ ఘనపురం నియోజకవర్గంలోని అనేక మంది దళితులను నమ్మించి మోసం చేసిన వ్యక్తి అని ధ్వజమెత్తారు. ఇదే స్టేషన్ ఘనపురం సాక్షిగా కడియం శ్రీహరికి రాజకీయ ఉనికి లేకుండా ఈ ఎంపీ ఎన్నికల్లో దారుణంగా వల్ల కూతురిని ఒడిచడం కోసం ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. కడియం కావ్య ఎక్కడి వ్యక్తినో ఆమె చెప్పాలి. మా కార్యకర్తల ఉత్సాహం చూస్తే నా గెలుపును ఎవరూ ఆపలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మరావు, హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, మండల పార్టీ అధ్యక్షుడు రాజు, రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్, చిలుక విజయ్ రావు, ఎమ్మార్పీఎస్ నాయకులు శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మంటల్లో పడి రైతు మృతి

పాపయ్యపేటలో ఘటన

అక్షర దర్బార్, చెన్నారావుపేట : ప్రమాదవశాత్తు మంటల్లో పడి రైతు మృతి చెందిన ఘటన మండలంలోని పాపయ్యపేట గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన రైతు అల్లంనేని పాపారావు (72) తన వ్యవసాయ భూమిలోని మొక్కజొన్న చొప్పను గురువారం తగుల బెట్టాడు. ఈ క్రమంలో మంటలు వ్యాపించి పక్కనే ఉన్న ప్రకాష్ రావుకు చెందిన మొక్కజొన్న చేనుకు అంటుకున్నాయి. దీంతో ఆందోళనకు గురైన పాపారావు మంటలు ఆర్పేందుకు యత్నించి ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య అల్లంనేని లక్షి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెన్నారావుపేట ఎస్సై గూడ అరుణ్ కుమార్ తెలిపారు.

ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్లది కీలక పాత్ర

ఎన్నికల పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్

మాట్లాడుతున్న బండారి స్వాగత్ రణ్వీర్ చంద్

అక్షర దర్బర్, వరంగల్ ప్రతినిధి : పోలింగ్ రోజున స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఓటింగ్ జరగడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ తెలిపారు. గురువారం హనుమకొండలోని అంబేద్కర్ భవన్ లో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7 అసంబ్లీ సెగ్మెంట్లలో విధులు నిర్వర్తించే మైక్రో అబ్జర్వర్లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. పోలింగ్ కేంద్రంలోని ప్రతీ అంశాన్ని నిశితంగా పరిశీలించాలని సూచించారు. పోలింగ్ ఆరంభం నుండి ముగిసే వరకూ జరిగిన సంఘటనలు అన్నీ ఎప్పటికప్పుడు తెలియజేయాలని అన్నారు. సమావేశంలో ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి బాలకృష్ణ, లీడ్ బ్యాంక్ మేనేజర్ హావేలి రాజు, మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ఈనెల 13న పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే అధికారులను ఆదేశించారు. ఈ మేరకు గురువారం జిల్లాలోని పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ ఎస్ హెచ్వోలు తమ ఏరియాలో క్రిటికల్, మావో ప్రభావిత పోలింగ్ స్టేషన్లను ప్రత్యేకంగా సందర్శించి, అక్కడి పరిస్థితులను సమీక్షించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాలను కల్పించాలని సూచించారు.